

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## నేడు కలెక్టరేట్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 8, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉదయం 10గంటలకు అధికారికంగ నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం (రేవంత్ సర్కార్) అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబరు 9వ తేదీని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేయించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కలెక్టరేట్ భవన సముదాయం ముందు ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని ఆవిష్కరించటానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. ఈ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించే అవకాశం ఉంది. ప్రజాపాలన-విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొననున్నట్లు సమాచారం. జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. ఇక జిల్లా కలెక్టరేట్‌కు వచ్చే అందరి దృష్టి అంతా ప్రాంగణంలో ఆవిష్కరించనున్న తెలంగాణ తల్లి విగ్రహం పైనే పడే అవకాశం ఉందని చెప్పవచ్చు.

### ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

2



2

### పార్కు స్థలం ఆక్రమణలపై హైడ్రా కొరడా

# గ్లోబల్ సమ్మిట్ సూపర్ హిట్



డిజిటల్ స్టాల్‌ను పరిశీలిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, డిసిఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి తదితరులు



### ఫ్యూచర్ సిటీలో అట్టహాసంగా ప్రారంభోత్సవం
### మెరిసిన అత్యాధునిక టెక్నాలజీ హంగులు
### తరలి వచ్చిన వివిధ దేశాల ప్రతినిధులు
### స్పెషల్ ఎట్రాక్షన్‌గా పర్యావరణ సహిత నెట్ జీరో ఉత్పత్తుల స్టాల్
### డిఆర్ఎఫ్ పనితీరుపై ఆకట్టుకున్న హైడ్రా ప్రదర్శన





**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు తొలి రోజే భారీ స్పందన లభించింది. రంగారెడ్డి జిల్లా కందుకూరులోని ఫ్యూచర్ సిటీలో వంద ఎకరాల విస్తీర్ణంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ సదస్సు సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. తొలిరోజు సదస్సు ప్రారంభోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రులు, వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు. దేశ, విదేశాల నుంచి అతిరథ మహారథులు హాజరైన ఈ సదస్సులో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణ భవిష్యత్తు కోసం నిర్దేశిత లక్ష్యాలను సవివరంగా ఆవిష్కరించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం భవిష్యత్తు ప్రణాళికలతో సాగుతున్న తెలంగాణరైజింగ్‌కు తిరుగులేదని వ్యాఖ్యానించారు. ఓ వైపు అత్యాధునిక టెక్నాలజీ హంగులు మరోవైపు తెలంగాణ ప్రత్యేక ఆకర్షణల మేళవింపులతో ఏర్పాట్లు అద్భుతంగా చేశారు. ముఖ్యంగా ఫ్యూచర్ సిటీలో డిజిటల్ తెరలతో నిర్మించిన టన్నెల్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈనేపథ్యంలో అంతర్జాతీయ స్థాయికి ఏ మాత్రం తీసిపోని రీతిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్యంగా విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నెట్ జీరో(పర్యావరణ హాని రహిత) స్టాల్‌కు విశేష ఆదరణ లభిస్తోంది. ఈ స్టాల్‌లో ఎలక్ట్రిసిటీ వెహికల్, వేస్ట్ టు ఎనర్జీ, విండ్ పవర్, పంప్డ్ స్టోరేజ్ పవర్ జనరేషన్, బిఈఎస్ఎస్, సోలార్ ప్యానల్స్ విధానంలో విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ల నమూనాలను ఏర్పాటు చేశారు. వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, విదేశీ ప్రతినిధులు, పలువురు పారిశ్రామికవేత్తలు స్టాల్‌ను సందర్శించి అక్కడ ప్రదర్శిస్తున్న నమూనాలను పరిశీలించారు. అలాగే పర్యావర ణంపైన, గ్రీన్ ఎనర్జీపై అవగాహన కల్పించడం గురించి నెట్ జీరో క్విజ్ సాఫ్ట్వేర్ కూడా రూపొందించారు. పలువురు ఎంతో ఉత్సాహంగా పాల్గొని నెట్ జీరో సర్టిఫికెట్‌ను పొందారు. ఈసందర్భంగా సందర్శకులకు సిఎండీ ముషారఫ్ ఫరూఖి, డైరెక్టర్లు డాక్టర్ నరసింహులు, శివాజీ ఇతర అధికారులు నమూనాల గురించి వివరించారు. అలాగే గ్లోబల్ బల్ సమ్మిట్‌లో వివిధ ప్రభుత్వ విభాగాలతో కలిసి ఏర్పాటు చేసిన హైడ్రా స్టాల్ అందరినీ ఆకట్టుకుంటోంది. వర్షం పడిన సమయంలో రహదారులపైన, నీట మునిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సు చేసిన సేవలను సందర్శకులు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. వరదకు గల కారణాలను తెలుసుకుని.. సమస్య తలెత్తకుండా తీసుకున్న చర్యల వీడియోలను ఆసక్తిగా పరిశీలించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్టాల్‌ను సందర్శించి ప్రతినిధులతో చర్చించటంతోపాటు సమస్య పరిష్కారంలో నిపుణుల సలహాలను స్వీకరించారు. హైదరాబాద్ నగరం ఎంతో భద్రమో.. హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్(డీఆర్ ఎఫ్) టీమ్‌ల పని తీరును వివరిస్తూ రూపొందించిన వీడియో సమ్మిట్‌కు వచ్చిన వారిని ఆకట్టుకుంది. అలాగే హైడ్రా కార్యకలాపాలకు సంబంధించిన పోస్టర్‌ను పలువురు ప్రశంసించారు. చెరువుల పునరుద్ధరణకు హైడ్రా తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

### ట్రంప్ టీమ్‌లో

## షాద్‌నగర్ వాసికి ఛాన్స్

### మిచిగన్ రిపబ్లికన్ పార్టీ కోచైర్‌గా నియామకం
### సన్నీరెడ్డికి అమెరికాలో అపూర్వ గౌరవం

**షాద్‌నగర్, డిసెంబరు, 8, ప్రభాతవార్త :** మిచిగన్ రిపబ్లికన్ పార్టీ కోచైర్‌గా తెలుగు వాడు అందునా తెలంగాణ ప్రాంతానికి చెందిన రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం కిషన్ నగర్ గ్రామానికి చెందిన సన్నీరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. సన్నీరెడ్డి ఎన్నికను ప్రవాస భారతీయులు స్వాగతించారు. ఈ ఎన్నిక ద్వారా ఆయన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టీమ్‌లో ఒకరిగా నిలిచారు. నాయకత్వ పటిమ, నిజాయితీ, ప్రజాసేవను గుర్తించిన రిపబ్లికన్ పార్టీ కో చైర్‌గా ఎన్నుకొంది. అమెరికాలోని 50 రాష్ట్రాల నుంచి ఒక్కొక్కరిని కోచైర్‌గా ఎన్నుకుంటారు. వీరంతా అధ్యక్షుడికి ఆయా రాష్ట్రం నుంచి తగిన సూచనలు, సలహాలు ఇస్తూ ఉంటారు. అగ్రరాజ్యంలో పార్టీ కో చైర్‌గా నిలిచిన ఏకైక తెలుగు వ్యక్తిగా సన్నిరెడ్డి నిలిచారు. మిచిగన్ రాష్ట్రానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ సన్నీరెడ్డి వెయిన్ స్టేట్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ మెంబర్‌గా కూడా ఎన్నికయ్యారు. ఈ మధ్యనే ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో తలలు పండిన అందరినీ వెనక్కి తోసి రిపబ్లికన్ పార్టీ తరపున మంచి మెజారిటీతో సన్నీరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించారు. 1994లో ఆయన వెయిన్ స్టేట్ యూనివర్సిటీ నుంచి కెమికల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందిన ఆయన చివరకు అదే వర్సిటీలో బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ మెంబర్ ఎన్నికైన మొదటి వ్యక్తిగా నిలిచారు. అనేక సంవత్సరాలుగా మిచిగన్ రాష్ట్రంలోని విద్య, ఆర్థిక,



మిగతా 2లో

## 3 మిగిలింది రోజులే



### 11న తొలి విడత పంచాయతీ ఎన్నిక
### నేటితో ప్రచారానికి తెర
### పోలింగ్ శాతం పెరగటానికి అభ్యర్థుల ఆరాటం
### పట్టణాలకు వెళ్లిన వలస ఓటర్లకు ఫోన్లు
### దారి ఖర్చులతోపాటు అదనపు నజరానా ఆఫర్
### వచ్చి తనకే ఓటు వేయాలని అభ్యర్థనలు

**రంగారెడ్డి అర్బన్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ తొలి దశ ఎన్నికలకు మరో మూడు రోజులే సమయం ఉండటంతో రాజకీయ ఉత్కంఠ రోజురోజుకూ పెరిగిపోతోంది. జిల్లాలోని షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తురు, కేశంపేట్, నందిగామ, ఫారుక్‌నగర్, జిల్లేడుచౌదరిగూడెం, కొందుర్గులతో పాటు శంషాబాద్ మండలాలలో మెదటి విడుతగా ఈనెల 11న 166 పంచాయతీలకు పోలింగ్ జరగనుంది. ఇక్కడ ఈనెల 9వ తేదీతో ఎన్నికల ప్రచారానికి తెరపడనుంది. దీంతో ఇప్పటి వరకూ చేసిన ప్రచారం ఒక ఎత్తు అయితే రాబోయే మూడు రోజులు కీలకంగా భావిస్తూ ఓటర్లను ఆకర్షించటానికి అభ్యర్థులు రహస్య వ్యూహాల్లో నిమగ్నమయ్యారు. అత్యధికంగా పోలింగ్ శాతం పెరగటానికి ఆరాట పడుతున్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో ప్రతి ఓటు గెలుపోటములను నిర్ణయించే అవకాశాలు ఉన్నందున ఏ ఒక్క ఓటును కూడా వృథా చేయవద్దనే ఉద్దేశంతో గ్రామాలు వదిలి పట్టణాలకు వలస వెళ్లిన వారిపై దృష్టి కేంద్రీకరించారు. ఓటర్ల జాబితాలను ముందు వేసుకుని పట్టణాలలో ఉంటున్న వారి పేర్ల జాబితా తయారు చేస్తున్నారు. ఓటరు దేవుళ్లపై ఎక్కడ లేని ఆప్యాయత ఒలకపోస్తున్నారు. గతంలో సర్పంచ్ హోదాలో ఉండి పలుకే బంగారంగా వ్యవహరించిన నేతలు ప్రస్తుతం బంధాలు, అనుబంధాలను గుర్తు చేసి మరీ గాలం వేస్తున్నారు. నందిగామ మండలం నందిగామ, మేకగూడా, నర్సప్పగూడ, మామిడిపల్లి, వెల్జాల్, చుక్కాపూర్, తొమ్మిదిరేకుల పంచాయతీల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేస్తున్న పలువురు అభ్యర్థులు ఓటర్లతో వరసలు కలుపుకుని మాటల గారడీని ప్రయోగిస్తున్నారు. తీవ్ర నప్రతిష్టాత్మంగా ఉన్న పంచాయతీల్లో ఏ ఒక్క ఓటూ జారిపోకూడదనే పంతంతో ఇరు వర్గాల నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కా నమస్తే! బాగున్నారా? మన ఊరి సర్పంచిగా

మిగతా 2లో

### విద్యుత్ సవరణ బిల్లుల

## ప్రతులు దగ్ధం

### ఉపసంహరించుకోవాలని రైతు సంఘం డిమాండ్



బిల్లు పత్రాలను దహనం చేస్తున్న తెలంగాణ రైతు సంఘం నాయకులు

**శామీర్‌పేట, డిసెంబరు 8, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా ముసాయిదా విత్తన బిల్లు-2025, విద్యుత్ సవరణ బిల్లు-2025 తెచ్చిందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు, వెంటనే ఆ ముసాయిదా బిల్లులను ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోశాధికారి డిజి నరేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ ఆయా బిల్లుల ప్రతులను తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు కాల్చివేసి నిరసన వ్యక్తం చేశారు. సోమవారం శామీర్‌పేట మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్‌కెఎం-ఎఐకెఎస్) జాతీయ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మేడ్చల్ జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మల నర్సింహ్మ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి ఆయా బిల్లుల ప్రతులను కాల్చివేసి నిరసనలు తెలియజేశారు.

మిగతా 2లో

## కద్మూరు ఖర్మ ఇంతేనా

### మా ఊరి గోస

గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల సందడి మొదలయ్యింది. పల్లెల్లో గ్రామ సర్పంచిగా ఆశావాహులు ఎన్నికవటానికి ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. గెలుపు కోసం సగటు ప్రజలను ఆకర్షించటానికి పలు విధాలుగా ప్రయత్నిస్తున్నారు. ఒకరిని మించి మరొకరు ప్రజలకు ఇది చేస్తాం, అది చేస్తాం అంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే పనిలో పడ్డారు. అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీ వరకు సర్పంచ్ ఓట్ల ప్రచారం కోసం ప్రయత్నాలు గట్టిగా జరుగుతున్నాయి. కొందరేమో మహిళలకు చీరలు వంటి బహుమతులు పంచాలని ప్లాన్ చేసుకుంటుండగా, మరికొందరు పురుషులకు డబ్బుతో పాటు మద్యాన్ని కూడా పంపిణీ చేయాలని ప్రణాళికలు వేసుకుంటున్నారు. ఈ తరుణంలో సామాన్య పౌరులు మాత్రం తమకు ఇవేమీ వద్దని, గ్రామాన్ని అభివృద్ధి చేయటమే కావాలని కోరుతున్నారు. అభివృద్ధి చేయటమంటే గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని, వర్గాల మధ్య బేధాభిప్రాయాలు లేకుండా ఒకరినొకరు గౌరవించుకునేలా ఉండేలా వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అభివృద్ధి చేసే వారికే తమ ఓట్లు పడతాయని, ఇదే తమ ఎజెండా అని చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే..

(ప్రభాతవార్త- పూడూరు)

రాజులు మారినా రాజ్యాలు మారినా అక్కడి ప్రజల తలరాతలు మారటం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఉమ్మడి రంగారెడ్డి నుండి వికారాబాద్ జిల్లాగా మారింది. కాని రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌కు 60 కిలోమీటర్లు, వికారాబాద్ జిల్లా కేంద్రానికి 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న పూడూరు మండలం కద్మూరు గ్రామం పరిస్థితి మాత్రం మారలే. ఇందుకు గ్రామం రెండు జిల్లాల సరిహద్దుల్లో ఉండడం కారణమా ? లేక గ్రామం సమీపం గుండా ఈసీనది (పెద్దవాగు) ప్రవహించడం కారణమా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ అభివృద్ధిలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న రీతిలో

మిగతా 2లో



కద్మూరు వద్ద ఈసీనదిపై వంతెనలేక వాహనదారుల ఇబ్బందుల దృశ్యం

### ప్రచారానికి వచ్చే అభ్యర్థులను నిలదీయటానికి సిద్ధమవుతున్న గ్రామస్తులు
### సమస్యలు పట్టించుకునే వారికే ఓటు వేస్తామని స్పష్టీకరణ
### తాయిలాలను తిరస్కరిస్తామంటున్న సామాన్యులు



గుంతలమయమైన కద్మూరు-మేడిపల్లి కలాన్ బిటిరోడ్డు

### వేధిస్తున్న మంచినీటి కొరత
### మురుగునీటి కాలువల పరిస్థితి అధోగతి
### అంతర్గత సిసిరోడ్లు అంతంతే
### పశు వైద్యానికి ఈసీ నది దాటాల్సిందే
### వంతెన లేక మూగజీవాల అగచాట్లు
### గుంతలమయంగా మారిన మేడిపల్లికలాన్ బిటి రోడ్డు
### మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే అష్టకష్టాలు
### శిథిలావస్థకు చేరిన తొర్రిమామిళ్ల వంక బ్రిడ్జి
### నీటి ఉధృతి తాకిడికి నెర్రెలిచ్చిన బేస్‌మెంట్ గోడ
### ఎప్పుడు కుప్పకూలుతుందోనని భయాందోళనలు

## గ్లోబల్ సమ్మిట్ ప్లీనరీకి మేడ్చల్ విద్యార్థులు

### కలెక్టర్ మనుచౌదరి వెల్లడి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 8, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా ఈనెల 10నుంచి 13వ తేదీ వరకు జరిగే ప్లీనరీ సమావేశాల్లో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా విద్యార్థులు పాల్గొంటారని కలెక్టర్ మనుచౌదరి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ అనేది ఆవిష్కరణ, వ్యవస్థాపకత, యువత సాధికారతను ప్రదర్శించే ఒక ప్రముఖ అంతర్జాతీయ వేదిక అని అన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ శివారు రంగారెడ్డి జిల్లా ప్రాంతంలోని భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించబడుతుందన్నారు. దీనిలో ప్రపంచ నాయకులు, పరిశ్రమల నిపుణులను నేపథ్య సెషన్‌లు, ఇంటరాక్టీవ్ వర్క్‌షాపులు, వివిధ విభాగాల నుంచి స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఒక చోట చేర్చి జ్ఞానం, పురోగతి కేంద్రంగ తెలంగాణ ఉంటుందన్నారు.



ఆ తరువాత అక్కడే ప్లీనరీ సమావేశాలు ఈ నెల 10వ తేదీ నుంచి 13వరకు ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 4వరకు జరుగనున్నట్లు కలెక్టర్ మనుచౌదరి తెలిపారు.

ఇవి తెలంగాణ యువత ఆకాంక్షలను, వ్యవస్థాపకతను పెంపొందించటానికి రాష్ట్ర విజన్-2047కు మద్దతుగా విద్యార్థులు, ప్రజలు, కార్పోరేట్ సంస్థలు, ప్రముఖుల భాగస్వామ్యాన్ని నిర్ధారించటానికి విభాగాలు, ఏజెన్సీల మధ్య ప్రభావవంతమైన సమన్వయం అవసరమన్నారు. ఈ ప్లీనరీ సమావేశాలకు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నుంచి ఈ నెల 10వ తేదీన ఘట్‌కేసర్‌లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీ నుంచి 966మంది విద్యార్థులు, ఈ నెల 13వ తేదీన ఘట్‌కేసర్ వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్సిటీ (అగ్రికల్చర్ బిఎస్‌సి) నుంచి 200మంది విద్యార్థులు, దూలపల్లిలోని మల్లారెడ్డి యూనివర్సిటీ నుంచి 200మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి తెలిపారు.




వర్గల్‌లోని జవహర్ నవోదయ విద్యాలయం

## నవోదయ విద్యాలయ ప్రవేశ ఎంపిక పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

-విద్యాలయ ప్రిన్సిపాల్ దాసి రాజేందర్

**వర్గల్, డిసెంబరు 8 (ప్రభాతవార్త):** జవహర్ నవోదయ విద్యాలయ వర్గల్‌లో 6వ తరగతి ప్రవేశానికై నిర్వహించే ఎంపిక పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయినట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ దాసి రాజేందర్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 22 పరీక్ష కేంద్రాలలో ఈనెల 13వ తేదీ శనివారం ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 4754 మంది అభ్యర్థులు ఎంపిక పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. ఈనెల 9వ తేదీన పరీక్ష నిర్వహణకై ఎంపిక చేయబడిన సెంటర్ సూపరింటెండెంట్స్ మరియు సెంటర్ లెవల్ అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమాన్ని మూడు జిల్లాల విద్యాశాఖ అధికారుల సమక్షంలో జిల్లా ప్రధాన కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లకై మూడు జిల్లాల పోలీస్ విభాగాలకు విన్నవించడం జరిగిందన్నారు. మెదక్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఆరు పరీక్ష కేంద్రాల్లో 1197 మంది, సిద్దిపేట జిల్లాలో ఏడు పరీక్ష కేంద్రాల్లో 1739 మంది, సంగారెడ్డి జిల్లాలో తొమ్మిది పరీక్ష కేంద్రాల్లో 1818 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు.



ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

## శాంతిభద్రతలకు ప్రజలు సహకరించాలి

**పెద్దశంకరంపేట, డిసెంబరు 8, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నికలలో శాంతిభద్రతలకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అల్లాదుర్గం సిఐ రేణుకారెడ్డి అన్నారు. సోమవారం పెద్దశంక రంపేటలో పోలీసు సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా అన్ని గ్రామాలలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నిభంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. కార్యక్రమంలో పే ఎస్ఐ.ప్రవీణ్ రెడ్డి, అల్లాదుర్గం ఎస్ఐ.శంకర్, ఏఎస్ఐలు చంద్రమోహన్, సంగమేశ్వర్ తదితరులున్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షులుగా గడ్డం జనార్ధన్

-సన్మానించిన పద్మశాలి సంఘం సభ్యులు

**జహీరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** జహీ రాబాద్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా గడ్డం జనార్ధన్ విజయం సాధించారు. పట్టణంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో గడ్డం జనార్ధన్ భారీ మెజార్టీతో విజయదుందుబి మోగించారు. సంఘంలో 1041 ఓట్లు ఉండగా దార శ్రీనివాస్‌కు 435 ఓట్లు పోలవగా గడ్డం జనార్ధన్‌కు 606 ఓట్లు రావడంతో జనార్ధన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. పద్మశాలిల అభ్యున్నతికి తన వంతు సేవలు అందిస్తానని గడ్డం జనార్ధన్ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ సోమ చంద్రశేఖర్, రంగ అరుణ్, దండి విఠల్, అప్పం శ్రవణ్, పండల జగదీష్, రాములు నేత, కొండా శివరాజ్, పండాల రమేష్, పండాల కృష్ణ, కె లక్ష్మణ్, అప్పం రమేష్, ప్రభు, గడ్డం పాండు, విజయ్, అప్పం శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలి సంఘం అధ్యక్షులుగా విజయం సాధించిన గడ్డం జనార్ధన్

## మీ మొబైల్ పోయిందా, ఆందోళన చెందవద్దు

మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస



మొబైల్ ఫోన్లు అందజేస్తున్న జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

**మెదక్ , డిసెంబరు 8.ప్రభాతవార్త ప్రతినిధి:** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ..ప్రస్తుతం ప్రతి ఒక్కరి జీవితంలో మొబైల్ ఫోన్ కీలకపాత్ర పోషిస్తోందని, అందులో వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, సోషల్ మీడియా అకౌంట్లు, ఫోటోలు, కాంటాక్ట్స్ వంటి ముఖ్యమైన డేటా ఉంటుందని గుర్తుచేశారు. ఫోన్ పోయినప్పుడు లేదా చోరీకి గురైనప్పుడు ప్రజలు ఆందోళన చెందకుండా సంబంధిత పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసి, సిఈఐఆర్ పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఇటీవల జిల్లాలో పోగొట్టుకున్న రూ.15,34,000 విలువగల 110 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు మొత్తం 1,734 మొబైల్ ఫోన్లను తిరిగి స్వాధీనం చేసుకొని బాధితులకు అందించామని ఎస్పీ తెలిపారు.తమ కోల్పోయిన ఫోన్లు తిరిగి రావడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లా పోలీస్ శాఖకు ధన్యవాదాలు తెలిపారు. .మొబైల్ పోయిన వెంటనే సంబంధిత బ్యాంకు అధికారులకు తెలియజేసి యూపీ ఐ లావాదేవీలను బ్లాక్ చేయించుకోవడం అత్యంత ముఖ్యమని సూచించారు. కార్యక్రమంలో మొబైల్స్ రికవరీలో సాంకేతిక నైపుణ్యం ప్రదర్శించిన ఐటీ కోర్ టీమ్ కానిస్టేబుల్స్ విజయ్, వెంకట్ గౌడ్, మహేందర్ గౌడ్, అలాగే వివిధ పోలీస్ స్టేషన్లలో పోర్టల్ ద్వారా విశేష ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ఎస్పీ ప్రశంస పత్రాలను అందజేసి, రివర్డ్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ గారు, డీసీఆర్బి ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి , ఐటీ కోర్ సిబ్బంది, పోర్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం బైకు ఢీ యువకుడు మృతి

**పూడూరు, డిసెంబరు 8, ప్రభాతవార్త :** గుర్తుతెలియని వాహనం బైకును ఢీకొట్టన ఘటనలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన వికారాబాద్‌జిల్లా పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.చెన్‌గోముల్ ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి కథనం ప్రకారం పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి గ్రామానికి చెందిన హరిశంకర్‌గౌడ్(23)అనే యువకుడు సోమవారం రాత్రి సుమారు 7గంటల ప్రాంతంలో బైకుపై ఎన్కెపల్లి నుండి మన్నెగూడకు వెళుతుండగా మర్గమధ్యలో గేటు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు.మృతుడి బంధువుల పిర్యాదుమేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.ఇది ఇలా ఉండగా హరిశంకర్‌గౌడ్ యాక్సిడెంట్‌పై మృతుడి బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

పంచాయతీ పోరుకు పల్లెల్లో...

# సమరానికి సై అంటే సై అంటున్న అభ్యర్థులు




**సిద్దిపేట,డిసెంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి :** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఉపసంహరణ గడువు ముగియడంతో బరిలో నిలిచిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు. కొంత మంది తమకు అనుకూలంగా ఉండే వారిచే నామినేషన్లు ఉపసంహరణ చేయించారు. రంగంలోకి దిగిన అభ్యర్థులకు గుర్తులు కేటాయించడంతో పల్లెల్లో పంచాయతీ సమరానికి సై అంటే సై అంటున్నారు. సర్పంచ్, వార్డు సభ్యులకు గుర్తులను కేటాయించడంతో తమ తమ మద్దతు దారులు గ్రామాల్లో వెళ్లి గుర్తులను ఓటర్లకు వివరించడం ప్రారంభించారు. గుర్తుల కేటాయింపుతో పల్లెల్లో రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. జిల్లాలోని మొదటి విడతలో గజ్వేల్ డివిజన్‌లో ఈనెల 11న పోలింగ్ నిర్వహించనున్నారు. మొదటి విడతలో దౌల్తాబాద్, గజ్వేల్, జగదేవాపూర్, మర్కుక్, ములుగు, రాయపోల్, వర్గల్ మండలాలోలని 163 గ్రామ పంచాయతీలకు 16 గ్రామ పంచాయతీలు 224 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మిగితా సర్పంచ్ స్థానాల బరిలో 480 మంది అభ్యర్థులు, వార్డుల స్థానాల బరిలో 2797 మంది నిలిచారు.

**రెండో విడతలో...**

రెండో విడతలో సిద్దిపేట డివిజన్ పరిధిలోని అక్బర్‌పేట-భూంపల్లి, చిన్నకోడూరు, దుబ్బాక, మిరుదొడ్డి, నంగునూర్, నారాయణరావుపేట, సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్, తొగుట మండలాలతో పాటు హుస్నాబాద్ డివిజన్‌లోని బెజ్జంకి మండల పరిధిలోని 10 మండలాలలో 182 గ్రామ పంచాయతీలకు ఈనెల 14న పోలింగ్ నిర్వహించాల్సి ఉండగా 10 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా కాగా 172 పంచాయతీలలో 684 మంది అభ్యర్థులు బరిలోనిలిచారు.అలాగే 1644 వార్డులకు గానూ 273 వార్డులు ఏకగ్రీవం కాగా 1371 వార్డు స్థానాలకు గానూ 3644 మంది బరిలో నిలిచారు.

**మూడో విడతలో....**

మూడో విడతలో హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని అక్కన్నపేట, దూళ్‌మిట్ట, హుస్నాబాద్, కోహెడ,మద్దూరు, గజ్వేల్ డివిజన్ పరిధిలోని కొండపాక, కుకునూర్‌పల్లి, సిద్దిపేట డివిజన్ పరిధిలోని చేర్యాల, కొమురవెల్లి మండలాలోలని 163 గ్రామ పంచాయతీలకు, 1432 వార్డు స్థానాలకు ఈనెల 17న పోలింగ్ నిర్వహించనున్నారు. మూడో విడత ఎన్నికల ఉపసంహరణ గడువు ఈనెల 9తో ముగియనుండడంతో సాయంత్రం 3 గంటల తర్వాత గుర్తులు కేటాయించనున్నారు.

## సామాజిక మాధ్యమాలపై విద్యార్థులకు అవగాహన

-షీటీమ్ ఇంచార్జ్ సిఐ దుర్గా

**గజ్వేల్, డిసెంబరు 8 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు సామాజిక మాధ్యమాలపై సిద్దిపేట జిల్లా షీటీమ్ ఇంచార్జ్ సిఐ దుర్గా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, వాట్సాప్, ఆన్‌లైన్ గేమ్‌లకు దూరంగా ఉండాలని, మనం నివసించే పరిసరాల్లో గానీ, పాఠశాలలో గానీ విద్యార్థులను బ్యాడ్ టచింగ్ చేసినట్లయితే విద్యార్థులు పాఠశాలలో ప్రిన్సిపాల్ దృష్టికి లేదా తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్ళాలని సూచించారు. అపరిచిత వ్యక్తులతో మాట్లాడకూడదని, అపరిచితులు ఇచ్చిన వస్తువులను స్వీకరించకూడదన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులకు వాహనాలు ఇవ్వకూడదని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఎవరైనా ఈవ్‌టీజింగ్ చేస్తే ప్రిన్సిపాల్‌కు తెలియజేయాలన్నారు. సోషల్ మీడియా ద్వారా వేధింపులకు గురిచేస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థులు తమ లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. విద్యార్థినిలు వేధింపులకు గురైనట్లయితే 100కు లేదా సిద్దిపేట షీ టీం నెం.8712667434 నెంబర్‌కు ఫోన్‌చేసి తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎస్ఐ శ్రీరాములు, పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి, ప్రిన్సిపాల్ విజయపాల్‌రెడ్డి, రాయప్ప తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీమ్ ఇంచార్జ్ సిఐ దుర్గా

## సర్పంచుల ఎన్నికకు ఏకగ్రీవాలకు బేరసారాలు

..మంతనాలు జరుపుతున్న ఆయా గ్రామాల నాయకులు

... రెండు పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవం

**నర్సాపూర్,డిసెంబరు 8 (ప్రభాతవార్త):** స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో నేడు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉన్నందున మండల పరిధిలోని ఆయా గ్రామాల నాయకులు సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు భేరసారాలు జరుపుతున్నారు. ఇందుకు ఆయా గ్రామాలలో పలు పార్టీల నాయకులు మంతనాలు జరుపుతున్నట్లు తెలిసింది. నర్సాపూర్ మండల పరిధిలో 35 గ్రామపంచాయతీలు ఉండగా ఇందులో ఎర్రగుంట తండా గ్రామ పంచాయతీకి సర్పంచిగామాజీ ఎంపిపి జ్యోతి భర్త సురేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా రూప్ సింగ్ తండా గ్రామపంచాయతీ సైతం గేమ్యాను ఏకగ్రీవంగా సర్పంచ్ ను ఎన్నుకున్నారు.

దీంతో నర్సాపూర్ మండలంలో 35 గ్రామపంచాయతీలకు గాను రెండు గ్రామపంచాయతీలో ఏకగ్రీవంగా సర్పంచ్ లను ఎన్నుకున్నారు. నర్సాపూర్ మండలంలో 35 గ్రామపంచాయతీలో 35 సర్పంచ్ స్థానాలకు ,282 వార్డులలో మొత్తం ఓటర్లు 27,758 ఓటర్లులుండగా ఈనెల మూడో విడత 17న జరుగునున్న పోలింగ్ రోజున తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. నేడు నామినేషన్ల ఉప సంహరణ ఉన్నందున ఏ గ్రామ పంచాయతీల బరిలో ఉన్న సర్పంచులు తమ నామినేషన్లు ఉపసంహరించుకుంటారో నేటితో తెలనుంది. నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయినందున ఈనెల 9న బరిలో ఉన్న సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థుల గుర్తులను అధికారులు కేటాయించనున్నారు. గుర్తులు కేటాయించిన అనంతరం గ్రామాలలో ప్రచారాలు నిర్వహించి అభ్యర్థులు తమ సత్తా చాటుకొనున్నారు. అంతేగాక ఆయా పార్టీల జిల్లా నాయకులు తమ పార్టీలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవడానికి గ్రామాల్లో పర్యటించడానికి నాయకులు సనాన్హాహాలు చేస్తున్నారు. ఈ మేరకు గ్రామాల్లో కాంగ్రెస్ డిఆర్ఎస్ బిజెపి పార్టీలు బలపరిచిన అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం ఎన్నికల బరిలో పోరు చేయనున్నారు. ఈ ఎన్నికల్లో ఏ పార్టీ బలపరిచిన అభ్యర్థులు మెజార్టీ సర్పంచుల స్థానాలు గెలుచుకుంటారో ఈనెల 17న జరిగే పోలింగ్ వరకు వేచి చూడాల్సిందే మరి.

## ఫాంహౌస్ వీడి ప్రజల్లోకి రావాలి

-శ్రీగిరిపల్లిలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

-గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్, డిసెంబరు 8 (ప్రభాతవార్త):** మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాలు అయినా ఫాంహౌస్ నుండి ప్రజల్లోకి ఎందుకు రావడంలేదని, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఉండడం సిగ్గుచేటని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి విమర్శించారు. సోమవారం గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి పొట్ట శ్యామల రాజు ఆధ్వర్యంలో పలు పార్టీలకు చెందిన కార్యకర్తలతో పాటు సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేస్తున్న పొట్ట భాగ్య శ్రీకాంత్, వార్డు మెంబర్ అభ్యర్థి పొట్ట స్వామిలు కాంగ్రెస్ పార్టీలో చేరగా తూంకుంట నర్సారెడ్డి పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అవినీతి రాజ్యమేలిందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ దక్కించుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. శ్రీగిరిపల్లి గ్రామానికి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతమైన ఫలితాలు సాధిస్తుందని, అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటున్నారన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు మంజూరు, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రూ.2 లక్షల రైతు రుణమాఫీతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందన్నారు. వచ్చే ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. వారి వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, పంజాల రమేష్‌గౌడ్, శ్రీగిరిపల్లి గ్రామ సీనియర్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన శ్రీకాంత్‌కు కండువా కప్పి ఆహ్వానిస్తున్న తూంకుంట నర్సారెడ్డి

## సాధారణ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

-24 సర్పంచ్, 222 వార్డుల ఎన్నికలకు సిద్ధమైన అధికారులు

-ఎంపిడివో ప్రవీణ్

**గజ్వేల్, డిసెంబరు 8 (ప్రభాతవార్త):** రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు గజ్వేల్ ఎంపిడివో ప్రవీణ్ తెలిపారు. సోమవారం ఐఓసి ప్రాంగణంలోని మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్‌కు కావాల్సిన సామాగ్రిని పోలింగ్ స్టేషన్లకు చేరవేసేందుకు సిద్ధం చేశారు. మండలంలోని 25 గ్రామపంచాయతీల్లో ఎన్నికలు ఉండగా రంగంపేట సర్పంచ్, వార్డు సభ్యులు ఏకగ్రీవం కావడంతో మిగతా 24 గ్రామపంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికలు ఈనెల 11న జరుగనున్నట్లు తెలిపారు. ఎన్నికల కోసం 800 మంది సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోమవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ హైమావతి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఎంపిడివో తెలిపారు.



ఎన్నికల నిర్వహణకు సామాగ్రిని సిద్ధం చేస్తున్న అధికారులు




కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

## ప్రతి ఒక్కరూ కలిసిమెలసి ఉండాలి

-మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 8 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని ద్వారకా వెంచర్‌లో ఫ్యామిలీ ఫెస్టివల్-2025 అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి మాట్లాడుతూ గత 10 సంవత్సరాల క్రితం ఒక్క ఇల్లుతో ప్రారంభమై నేడు దాదాపు 30 ఇళ్ల నిర్మాణంలో అలాగే ఒక అపార్ట్మెంట్ నిర్మించి దాదాపు 200 కుటుంబాలకుపైగా కలిసిమెలసి జీవిస్తున్న ద్వారకా వెంచర్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలీ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. వెంచర్‌లో ఉన్న ప్రతి కుటుంబసభ్యులు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని, ఎలాంటి మనస్పర్థలు లేకుండా, వసుదైక కుటుంబంలా జీవిస్తూ పట్టణానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన వెంచర్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లును అభినందించారు. ఇందులో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన మహిళలకు, చిన్నారులకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు ఆరిఫ్, ద్వారకా వెంచర్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సంతోష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నవీన్‌కుమార్, కోశాధికారి కనకయ్య, సంయుక్త కార్యదర్శి దత్తు, గౌరవ సలహాదారుడు ఎండి.షాబుద్దీన్, మల్లేశం, కనకరాజు, శంకర్, నవీన్‌కుమార్, బాలన్‌రావు, గుడాల సందీప్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ సర్పంచ్‌గా ఎమ్మెల్యే సతీమణి నజ్మా సుల్తానా ఏకగ్రీవం

**వెల్దుర్తి ,డిసెంబర్ 8. ప్రభాతవార్త:** మండలంలోని బస్వాపూర్ గ్రామ సర్పంచ్ గా నజ్మా సుల్తానా ఒకరే నామినేషన్ వేశారు. అందుకు నజ్మా సుల్తానా బస్సు సర్పంచిగా ఏకగ్రీవంగా అయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు అలాగే 8 వార్డు సభ్యులను ఏకగ్రీవంగానే ఎన్నుకున్నట్లు వారు వెల్లడించారు. కాగా నిర్ణయం హైదరాబాద్ కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ స్వస్థలం బస్వాపూర్ అయినందున నజ్మా సుల్తానా కొంతకాలంగా ఇక్కడే ఉంటున్నారు. ఈమె గతంలో కూడా జిహెచ్ఎంసి పరిధిలో నాన్నకు నగర్ మరియు గోల్కొండ కార్పొరేటర్ గా కూడా ప్రజలకు సేవలు అందించారు. ప్రస్తుతం వసపూర్ సర్పంచ్గా నజమ సుల్తాను ఏకగ్రీవ ఎన్నిక కావడంతో గ్రామం అభివృద్ధి చెందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నజమ సుల్తానా భర్త హైదరాబాద్ కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మయోద్దీన్ ఎమ్మెల్యేగా కొనసాగడంతో సతీమణి నజ్మా సుల్తానా సర్పంచ్ కావడంతో గ్రామం అభివృద్ధి దశలో ముందుకు సాగుతుందని ప్రజలు వారి ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.



బస్వాపూర్ గ్రామ సర్పంచ్‌గా నజ్మా సుల్తానా ఫైల్‌ఫోటో

## పంచాయితీ బరిలో మిగిలిన అభ్యర్థులు

**జహీరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** మండలంలోని 22 పంచాయితీలకు సర్పంచ్ అభ్యర్థులుగా 64 మంది పోటీ పడుతున్నారు. అల్గోల్ పంచాయితీకి చల్లా శ్రీనివాస్‌రెడ్డి, గంగారపుఉ మల్లారెడ్డి, ఏర్పుల రజిత, మెటల్‌కుంట మచ్చేందర్, ఆనెగుంట పంచాయితీలో పొగాకు నరేష్ కుమార్, గంట శ్రీనివాస్, అర్జున్ నాయక్ తండాలో రాథోడ్ సరితా బాయి, రాథోడ్ తారరాబాయి, బూచినెల్లిలో అల్గే సునీత, మెంట్‌కుంట గీత, ధమస్తాపూరం శోభారాణి, బేగరి నరసమ్మ, బుర్దిపాడ్‌లో పెంటారెడ్డి, గొల్ల మాణిక్యం, ఏ సంజీవ్, ఎల్ కృష్ణారెడ్డి, బంటు అంజన్న, చిరాకుపల్లిలో మడ్డి ప్రబలత, పద్మిని, దిడిగి జకియా బేగం, టేకూరి జగదాంబ, పార్వతమ్మ, బండారి కమలమ్మ, గోవింద్‌పూర్‌లో రంజీ పద్మమ్మ, జి కవిత చిన్నప్ప, నిర్మలమ్మ, హోతి (బి)లో బి దాసరి మచ్చేందర్, పులిగారి సందురయ్య, ఉగ్గెల్లి తండాలో లక్ష్మీబాయి, జేనీ బాయి, కాసింపూర్ బేగరి రవి, బబి నరేస్, సోమనగారి శ్రీకాంత్, కే నరసింహులు, కొత్తూర్(బి)లో నాగూర్ మహేదేవి, బస్వాపూర్ సుజాత, లచ్చునాయక్ తండాలో చౌహాన్ తార సింగ్ రాథోడ్, ప్రేమ్ సింగ్, మదులైతాండలో పవర్ సోసి బాయి, రప్లిబాయి, మల్చల్మలో మొగిలిగుండ్ల కృష్ణవేణి, రుక్యాబి, మల్చల్మ తండాలో రాము రాథోడ్, కిషన్ చౌహాన్, రాయిపల్లి (డి)లో గోవర్ధన్‌రెడ్డి, గంగారం సంజీవరెడ్డి, సత్వార్ షేక్ మునీర్ పాషా, ఎక్మెల్లి రాజు, కాసింపూర్ రఘునాథ్, రాయికోడ్ విజయ్‌కుమార్, నాగేంద్రస్వామి, శేఖాపూర్ శెట్టి, నరసింహులు, ఎండి అయాబ్ అలీ, గంగుల వీరశెట్టి, ఎండి చన్మద్దీన్, శేకాపర్ తండాలో కే మోహన్, పి గోపాల్, తూముకుంటలో సాగం సుజాత, కే సవిత్రి, పట్లోళ్ల ప్రేమలతలు పోటీ పడుతున్నారు. పలు గ్రామాల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల రెబల్ అభ్యర్థులు పోటీకి సై అంటున్నారు.




దివ్యానగర్‌లోని నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా సావనీర్‌ను విడుదల చేసిన కళాశాల చైర్మన్ మల్లారెడ్డి తదితరులు

## ఘనంగా స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 వేడుకలు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 8, ప్రభాత వార్త:** పోచారం సర్కిల్ పరిధిలోని దివ్యానగర్ నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్ల మల్లారెడ్డి విద్యాసంస్థల అధినేత మల్లారెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈవెంట్‌కు కేంద్ర ప్రభుత్వవిద్యాసంస్థల తరపున ఎన్. భీమలింగేశ్వర్‌రెడ్డి, సామ్రాట్ షిండేలు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లారెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరుగుతున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌కు దేశంలోని ఆయా రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు హాజరుకావడంతో ఇంజినీరింగ్ విద్యార్థుల్లో పోటీతత్వం పెరగడంతో పాటు వారిలో సాంకేతిక నైపుణ్యత పెరుగుతుందని అన్నారు. దేశభవిష్యత్తుకు కావాల్సిన నూతన పరిజ్ఞానాన్ని అందించాల్సిన బాధ్యత ఇంజనీరింగ్ విద్యార్థులపై ఉందని అన్నారు. జీవవైవిధ్యం, ఆర్టిఫిషియల్ ఇంట లిజెన్స్ వంటి అంశాలపై సాంకేతిక సమస్యలకు పరిష్కారం చూపేవిధంగా ఈవెంట్ జరుగుతుందని అన్నారు. 20 కళాశాలలకు చెందిన 120 మంది విద్యార్థులు టీంకు ఆరుగురు చొప్పున 20 టీంలుగా ఏర్పడి సృజనాత్మక , పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణలకు కేంద్రంగా హ్యా కథాన్ జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దివ్య నల్ల, సీఎస్ఈ విభాగధిపతి ఎం. రాజు, నల్లమల్లారెడ్డి ఫౌం డేషన్ స్కూల్ డైరెక్టర్ స్నేహ నల్ల, ప్రిన్సిపాల్ ఎం.ఎన్‌వి. రమేష్, వైస్ ప్రిన్సిపాల్ ఎ. రాజశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భాస్కర్ గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి

### మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి

**కేశంపేట ,డిసెంబరు 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ బలపర్చిన యువ నాయకుడు భాస్కర్ గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి కోరారు.సోమవారం నిర్ధావెల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో షాద్ నగర్ మాజీ శాసనసభ్యులు చౌలపల్లి ప్రతాపరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేశంపేట మండలం పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో ఉంగరం గుర్తుతో పోటీ చేస్తున్న కాంగ్రెస్ మద్దతు దారు భాస్కర్ గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామాభివృద్ధి, పేదల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాలు వంటి ముఖ్య అంశాలపై కాంగ్రెస్ కార్యక్రమాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో అధికార పార్టీ మద్దతుదారులు గెలిస్తే అభివృద్ధి పరంగా గ్రామాలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. భాస్కర్ గౌడ్ విజయం గ్రామానికి కొత్త మార్పులకు నాంది అవుతుందని ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో గతంలో ఎన్నడూ లేదంటగా పల్లె సీమలు ప్రగతి వైపు దూసుకుపోతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి ప్రచార కార్యక్రమానికి భారీ ఎత్తున మహిళలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో గ్రామంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ యువత మహిళలు కాంగ్రెస్ మద్దతుదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి

## అవకాశం ఇస్తే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### పాలాది రష్మీ శ్రీనివాస్

**కేశంపేట ,డిసెంబరు 8, ప్రభాతవార్త:** నన్ను ఆదరించి ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పాలాది రస్మి శ్రీనివాస్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో సోమవారం ఇంటింటికి తిరుగుతూ తనకు కేటాయించిన లేడీస్ పర్స్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వాటితో పాటు ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేర్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆమె తెలిపారు, విద్యావంతులైన యువకులకు ఉపాధి కల్పిస్తానని ఆమె అన్నారు, గతంలో అధికారం అనుభవించిన టిఆర్‌ఎస్,కాంగ్రెస్ సర్పంచులు అభివృద్ధిని పట్టించుకోలేదని తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానన్నారు. ఒక అవకాశాన్ని ఇస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె ఓటర్లకు హామీ ఇచ్చారు.


పాలాది రష్మీ శ్రీనివాస్ కొత్తపేట సర్పంచ్ అభ్యర్థి

## విత్తన ముసాయిదా బిల్లు ప్రతుల దహనం

**కొడంగల్,డిసెంబరు 8, ప్రభాతవార్త:** ఆహార భద్రతను,విత్తన స్వాలంబను దెబ్బతీసేలా విత్తన ముసాయిదా బిల్లు ఉందని,ఆ చట్టంతో రాష్ట్రాల హక్కులు హరించబడుతాయని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్‌కుమార్ అన్నారు.సోమవారం కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ముసాయిదా బిల్లు కాపీలను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 12న వ్యవసాయ,రైతు సంక్షేమ కేంద్ర మంత్రిత్వ శాఖ డ్రాఫ్ట్ విత్తనాల బిల్లు=2025ను ప్రకటించిందని,డిసెంబర్ 11వరకు ప్రజా అభిప్రాయాలను ఆహ్వానించిందని తెలిపారు.ఈ బిల్లు 1966 విత్తనాల చట్టాన్ని రద్దు చేసి, కఠినమైన నాణ్యత నియంత్రణలు,ప్రధాన తప్పులకు మాత్రమే శిక్షలతో విత్తన నియంత్రణ వ్యవస్థను ఆధునికరించాలనుకుంటుందని పేర్కొన్నారు.భారత విత్తన రంగంపై బహుళజాతి సంస్థల ఆధిపత్యాన్ని పెంచేలా ప్రమాకరంగా బిల్లు ఉందన్నారు.మార్కెట్‌లో చవకగా నాణ్యమైన విత్తనాలు సమయానికి లభించే విధంగా హామీ లేదని తెలిపారు.విద్యుత్ సవరణ బిల్లు ప్రభుత్వం ప్రతి పాదించిన ఈ బిల్లు నిబంధనలు,ప్రధానంగా పలు డిస్కమ్‌లు ఒకే ప్రాంతంలో పనిచేయడం,క్రాస్ సబ్సీడీలు తొలగించడం లాంటివి రైతులకు,సమాన్య ప్రజలకు నష్టం చేకూరుస్తాయని వినాశకరమైన బిల్లు అని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బి.బాబు,లాలయ్య, చంద్రయ్య,సావిత్రమ్మ ,మైబల్లి తదితరులు పాల్గొన్నారు.


విత్తన ముసాయిదా బిల్లు ప్రతులను దహనం చేస్తున్న దృశ్యం

## లైట్లు ఏర్పాటు చేయించిన పోలీసులు

**కొందుర్గు ,డిసెంబరు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముఖ్యకూడలిలో స్థానిక పోలీసులు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయించారు. సోమవారం నాడు స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండు, ఉన్నత పాఠశాల, ముఖ్య కూడలిలో తోపాటు శ్రీరంగాపూర్ చౌరస్తాలలో పెద్దపెద్ద విద్యుత్ లైట్లు దాతల సహకారం తో ఏర్పాటు చేయించారు. గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఇబ్బంది కలగకూడదని ఉద్దేశంతోనే ఈ లైట్లు ఏర్పాటు చేయించినట్లు ఎస్సై రవీంద్ర నాయక్ తెలిపారు . విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో సోమవారం సాయంత్రం విద్యుత్ వెలుగులు ప్రకాశించాయి. విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయించినందుకుమండల ప్రజలు చేయించినందుకు ,ప్రయాణికులు పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరో సబ్ ఇన్స్పెక్టర్ బాలస్వామి,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధే మా లక్ష్యం

### ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

**కొత్తూరు, డిసెంబరు 8, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల వేళ అభ్యర్థుల విజయానికి మద్దతు కూడగట్టేందుకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సోమవారం కొత్తూరు మండలంలోని తీగాపూర్ గ్రామాల్లో పర్యటించారు. గ్రామస్తులతో ముఖాముఖీగా మాట్లాడిన ఆయన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వ వైఖరిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే నిబద్ధతతో పనిచేసే నాయకత్వం అవసరం. మా అభ్యర్థి బీరంగూడ జయప్రద జగన్మోహన్ రెడ్డి ప్రజలు నమ్మిన అభివృద్ధి దూత. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నాం అన్నారు. అభివృద్ధి పథకాల అమలు, ప్రభుత్వ సౌకర్యాల అందుబాటు, గ్రామ ప్రమాణాల పెంపు అంశాలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్సీ, బీరంగూడ జయప్రద జగన్మోహన్ రెడ్డి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి అని ఓటర్లను కోరారు. సర్పంచ్ అభ్యర్థి జయప్రద జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధిని మా ప్రధాన లక్ష్యంగా తీసుకున్నాం. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తాం. గ్రామం శుభ్రంగా, సురక్షితంగా ఉండేలా ప్రత్యేక పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేస్తాం. ప్రజల విశ్వాసం మా శక్తి. బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటుతో మాకు ఆశీర్వాదం ఇవ్వండి అని గ్రామస్తులను కోరారు. పర్యటనలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

## ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదు

**పూడూర్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** సర్పంచ్ ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన చేశారని చెన్గోముల్ సర్పంచ్ అభ్యర్థి బుర్గిరి శ్రీనివాస్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని మరో అభ్యర్థి మాచన్న గారి రామచంద్రారెడ్డి ఎన్నికల అధికారి, వికారాబాద్ ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. బురిగిరి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా చన్ గోముల్ గ్రామం ఆరో వార్డు ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా నీటి బోరును వేయించారని , ఓటర్లను ప్రలోభాలకు గురిచేసారని రామచంద్రారెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు .

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**ఘట్‌కేసర్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** మద్యానికి బానిసై ఓవ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ బుగ్గానగర్‌కు చెందిన సొట్ట అనిల్‌కుమార్ (42) సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని వేలాడుతుండగా తన భార్య మంజుల గమనించి చుట్టుపక్కల వారి సహాయంతో కిందకు దించి సామాజిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అనిల్‌కుమార్ గత కొంతకాలంగా మద్యం తాగుతూ మానసికంగా ఇబ్బందులు పడుతున్నాడు. మద్యానికి బానిస కాగా మానుకోలేక మనోవేదనకు గురై తన జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. ఈమేరకు మృతుని భార్య మంజుల ఇచ్చిన ఫిర్యాదుతో అనిల్‌కుమార్ మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టమ్ చేయించిన అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

..మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్
..కేశవరంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి గృహప్రవేశం చేయించిన వైనం

**శామీర్‌పేట,డిసెంబరు 8, ప్రభాతవార్త :** అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయటం జరుగుతుందని, కేశవరంలో లబ్దిదారులు సకాలంలో ఇళ్లు నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశం చేసుకోవటం హర్షించదగ్గ విషయమని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్ స్పష్టం చేశారు. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను ఆయన ప్రారంభించి గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులు గుడిసె స్వప్నను అభినందించారు. మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభకార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ మాట్లాడుతూ పేద వారి కళ్లల్లో ఆనందం చూస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్ల కల నెరవేరుతుందని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావటం లబ్దిదారులు సకాలంలో నిర్మించుకోవటం అభినంద నీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని లబ్దిదారులు అందరు కూడ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉన్న వారు సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బి.జగన్నాధం, బాలకృష్ణ, మాజీ సర్పంచు పి.బాలనర్సింహ్మా, భస్వారెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్, బి.వెంకటేశ్, మల్లేశ్‌యాదవ్, గ్రామ అధ్యక్షులు శేఖర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండి యూసుఫ్, రామస్వామి, నారాయణపూర్ అధ్యక్షులు మహేశ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


కేశవరంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి గృహప్రవేశం చేయించి లబ్దిదారులను అభినందించిన మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, పాల్గొన్న ఎంసిపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు డి.వెంకటేశ, పాల్గొన్న నాయకుల దృశ్యం

## ప్రజలు స్వేచ్ఛా వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి

... తాండూరు డిఎస్‌పి నర్సింగ్ యాదయ్య

**పెద్దేముల్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలని తాండూరు డిఎస్‌పి నర్సింగ్ యాదయ్యఅన్నారు.జిల్లా ఎస్‌పి స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని పెద్దేముల్, గాజీపూర్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి నర్సింగ్ యాదయ్య మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని అన్నారు. ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును రానున్న ఎన్నికలలో ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు భద్రతగా, రక్షణగా పోలీసు వ్యవస్థ అనుక్షణం పనిచేస్తోందని అన్నారు. ప్రజలు ప్రతిఒక్కరు ఎన్నికల నియమ నిబంధలను పాటిస్తు స్వేచ్ఛ వాతవరణంలో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు రూరల్ సిఐ ప్రవీన్‌కుమార్ రెడ్డి, ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్‌ఐలు పి.శంకర్, విఠల్‌రెడ్డి, వినోద్ రాథోడ్ తదితరులుపాల్గొన్నారు.


ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు


మాట్లాడుతున్న డిఎస్‌పి నర్సింగ్ యాదయ్య

## మధు మాష్టారుకు ఉపాధ్యాయరత్న పురస్కారం

**పూడూరు, డిసెంబరు 8, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని కద్మూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుకు అరుదైన గౌరవం దక్కింది.ఆల్‌దిబెస్ట్ అకాడమీ సంస్థ 20వ వార్షికోత్సవ కార్యక్రమం సందర్భంగా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారం 2025 సంవత్సరానికిగాను సామాజిక సేవా,ఉపాధ్యాయ రంగంలో విశేషసేవలు అందించిన ఉపాధ్యాయుడుగా మధును గుర్తించి ఆదివారం హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఉపాధ్యాయరత్న బిరుదు ప్రదానంతోపాటు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సోమవారం సన్మాన గ్రహిత మధు మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్పర్సన్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి ఫస్టిస్ డా.చంద్రయ్య, రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షులు వేముల గౌరీశంకర్,కేంద్ర సెన్సార్‌బోర్డు సభ్యులు పెంటపాటి కృష్ణాదిశేషు,గాయని,రచయిత బండారు సుజాత,కుల నిర్మూలన సంఘం గౌరవ సలహాదారు లక్ష్మీ నాగేశ్వర్‌ల చేతులమీదుగా పురస్కారాన్ని అందుకోవడం ఆనందదాయకమన్నారు.ఈ పురస్కారం పొందడంవల్ల తాను పూర్వజన్మ సుకృతంగా భావిస్తానని,దీంతో తనవృత్తిపట్ల మరింత బాధ్యత పెరిగిందన్నారు.


సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రిటైర్డ్ జడ్జి ఫస్టిస్ డా.చంద్రయ్య చేతులమీదుగా పురస్కారం అందుకుంటున్న ఉపాధ్యాయుడు మధు,తదితరులు

## భద్రకాళీ అమ్మవారికి పావనియాదవ్ పూజలు

**ఘట్‌కేసర్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ వరంగల్ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. వరంగల్ పర్యటనలో భాగంగా ఆమె సోమవారం భద్రకాళీ ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆమెతో పాటు మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ వార్డుసభ్యులు విబి.వెంకటనారాయణ, నాయకులు మోత్కుపల్లి శ్రీనివాస్, పిట్ల విజయ్, ఉద్దెమర్రి రజినేష్‌లు అమ్మవారిని దర్శించుకొని అర్చన చేశారు.


భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న పావని జంగయ్యయాదవ్

# బిసిల గెలుపే పల్లె ప్రగతికి మలుపు

..షాద్‌నగర్ బిసి జనసేన పిలుపు
.. అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప ఆధ్వర్యంలో పల్లెల్లో ప్రచారం

**షాద్‌నగర్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** అసంఘటితశక్తితో ముందుకు సాగుతున్న బీసీలు సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధిస్తే అది పల్లె ప్రగతికి మలుపుగా మారుతుందని, బడుగు వర్గాలు అభివృద్ధి పథంలో పయనిస్తారని బిసి జనసేన అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప అన్నారు. సర్పంచుల ఎన్నికలలో పోటీ చేస్తున్న బిసి అభ్యర్థులకు పార్టీలకు అతీతంగా మద్దతు ప్రకటించిన బీసీ జనసేన నాయకులు సోమవారం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ, ఫరూక్ నగర్ మండలం భీమారం, మధురాపురం, రాయికల్ గ్రామాలలో తిరిగి బిసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పాపిరెడ్డి గూడ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్న చాకలి శశిరేఖ, భీమారం అభ్యర్థి పూజారి మాధవి, మధురాపురం అభ్యర్థి బండి శ్రీనివాస్, రాయికల్ అభ్యర్థి కే. జ్యోతి శ్రీనివాస్ లకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న నాయకులు వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల్లో బిసి నాయకుల విజయం బిసిల ఐక్యతన చాటాలని ఈ సందర్భంగా కత్తి చంద్రశేఖరప్ప పిలుపునిచ్చారు. మధురాపురం గ్రామంలో మాట్లాడుతూ ప్రజాసేవ కోసం సాఫ్ట్వేర్ ఉద్యోగాన్ని వదులుకొని వచ్చిన బండి శ్రీనివాస్ కు విజయాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున బిసి నాయకులు

ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. తమ ప్రచారానికి మంచి స్పందన వచ్చిందని ఈ సందర్భంగా బిసి సేన నాయకులు వెల్లడించారు. జమాల్పూర్ చందూలాల్, తంగిడిపల్లి శంకర్, జక్కుల జలజ, కాటం భాగ్యలక్ష్మి గౌడ్, స్రవంతి రాజ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న బిసి జనసేన సభ్యులు


నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

## చోరీ కేసులో వీడిన మిస్టరీ

**షాద్‌నగర్, డిసెంబరు 8, ప్రభాత వార్త:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నమస్తే తెలంగాణ దినపత్రిక సీనియర్ జర్నలిస్టు కొండే కృష్ణయ్య అలియాస్ కృష్ణ ఇంట్లో పట్టపగలు జరిగిన చోరీ కేసులో షాద్ నగర్ పోలీసులు పురోగతి సాధించారు. రూ. 8 లక్షల 62వేల విలువైన నగలు నగదు స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అదే విధంగా వారి వద్ద ఒక బైకు సెల్ ఫోన్లు స్వాధీనపరుచుకున్నారు. సోమవారం షాద్‌నగర్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ మీడియాకు వివరాలను వెల్లడించారు. పట్టణ సిఐ విజయ్‌కుమార్ తదిత ర పోలీసు సిబ్బంది ఈ సమావేశంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసు వివరాలను ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ వెల్లడిస్తూ.. షాద్ నగర్ పట్టణానికి చెందిన నమస్తే తెలంగాణ సీనియర్ జర్నలిస్టు కొండే కృష్ణయ్య (కృష్ణ) ఇంట్లో డిసెంబర్ మూడవ తేదీన తాళం వేసిన ఇంట్లో మృతి తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటికి తాళం వేసి కృష్ణ అతని భార్య భాగ్యలక్ష్మి చిన్న రేవల్లి గ్రామానికి పనిమీద వెళ్లారు అని ఏసిపి తెలిపారు. ఊరి నుండి వచ్చి చూసే వరకు ఇంటి తాళాలు విరగొట్టి ఇంట్లో ఉన్న నగలు నగదు దోచుకు వెళ్లారు అని తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. వికారాబాద్ జిల్లా రామయ్య గూడ గ్రామానికి చెందిన కావలి సురేందర్ అలియాస్ బుడిగే శ్రీధర్, అలియాస్ ఎల్లయ్య తోపాటు అదే జిల్లా తాండూరు మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన కర్నే నర్సింహులు ఇరువురు తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతుంటారని ఇందులో భాగంగానే ఈ నెల మూడో తారీకున జర్నలిస్టు కృష్ణ ఇంట్లో చోరీకి పాల్పడినట్లు తెలిపారు. రూ.62,000 నగదు, 3.2 తులాల బంగారు నాలుగు గొలుసు ఆభరణాలు, మరో బంగారు నల్లపూసల దండ చోరీకి పాల్పడినట్లు ఏసిపి తెలిపారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఎసిపి తెలిపారు. పట్టణ సీఐ విజయకుమార్, డిఐ వెంకటేశ్వర్లు, డిఎస్ఐ శివారెడ్డి, క్రైమ్ బృందం కానిస్టేబుల్ మోహన్ కరుణాకర్ జాకీర్ రాజు సంతోష్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్ తదితరులు చాకచక్యంగా వ్యవహరించి కేసులో పురోగతి లభించేలా నిందితులను పట్టుకున్నారని తెలిపారు. వీరికి ఉన్నతాధికారుల ద్వారా రివార్డులు అందజేస్తామని తెలిపారు. కరుడుగట్టిన నేరస్తులే.. దొంగతనం కేసులో ప్రధాన నిందితుడైన కావలి సురేందర్ పై ఎల్బీనగర్, మేడిపల్లి, సరూర్ నగర్, చైతన్యపురి, భువనగిరి, బాలానగర్ పట్టణం, చంద్రయాన్ గుట్ట, గద్వాల, విజయనగరం, వికారాబాద్, ఘట్కేసర్, సంగారెడ్డి, తిరుపతి, సైదాబాద్ పోలీస్ స్టేషన్లో పలు కేసులు నమోదయ్యి ఉన్నాయని వీటిలో పలు సందర్భాల్లో జైలుకు కూడా వెళ్లి వచ్చినట్లు సురేందర్ క్రిమినల్ రికార్డు గురించి ఎసిపి ఎస్ లక్ష్మీనారాయణ వివరించారు. నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇదిలా ఉండగా ఎన్నికల వేళ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో తల మునుకలై ఉన్న నేపథ్యంలో కూడా చోరీ కేసులు అత్యంత శీఘ్రంగా ఛేదించి శభాష్ అనిపించుకున్నారు.


పాపిరెడ్డి గూడ గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## బిసి అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించండి

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట, డిసెంబరు 8, ప్రభాత వార్త:** బిసి అభ్యర్థులను ఆశీర్వదించి సర్పంచులుగా గెలిపిస్తే ప్రతి పల్లె ప్రగతికి మలుపుగా మారుతుందని బడుగు వర్గాల అభివృద్ధి పథంలో పయనిస్తాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి శశిరేఖ యాదయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అన్నారు. అధికార పార్టీ అయిన బిసి అభ్యర్థి శశిరేఖ యాదయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకునేందుకు నిధులు ఎన్నైనా ఇచ్చేందుకు మేము సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అనతి కాలంలోనే అన్ని గ్రామాలలో ఇందిరతో గ్రామాలు కళకళలాడుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి తోపాటు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య


అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

**చేవెళ్ల, డిసెంబరు 8, ప్రభాత వార్త:** పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. సోమవారం చేవెళ్ల మున్సిపాలిటి పరిధిలోని మల్కాపూర్ వార్డులో సద్దుల ఈశ్వరమ్మ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య ప్రారంభించారు. అలాగే గ్రామంలో సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదవాడి కలలను నిజం చేయడానికి ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. పది లక్షల నిధులతో నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రాణాలు పాటించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు చింపుల సత్య నారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, మున్సిపాల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు బక్కరెడ్డి యాదిరెడ్డి, గోపాలరెడ్డి, కృష్ణారెడ్డి, మోసిన్, చామంతి శివారాజ్, రవీందర్, మాదవరెడ్డి, మల్లారెడ్డి, ఇక్రమొద్దీన్, సాయి, నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

